**ఒక చేతిలో గుడ్డ సంచీ,** ఇంకో చేతిలో చిరుగుల గొడుగు పాత కాలం ఫేంటు, చొక్కా, కాళ్ళకి సగం అరిగిన హవాయి చెప్పులు, చొక్కా జేబులో రెండు రకాల పెన్నులు.

చిన్న వాల్తేరు నుంచి వచ్చే బస్సు దిగి, జగదంబా ఎడం పక్క నుంచి కుడి పక్కకు వచ్చాడు సూర్యారావు. పావు గంట నిలబడ్డాడు, ఒక్క బస్సూ రాలేదు. వచ్చిన రెండు బస్సులూ జనంతో కిటకిటలాడిపోతున్నాయి. సిటీ బస్సు చువ్వల్ని పట్టుకుని జనం రాబందుల రెక్కల్లాగా వున్నారు.

"నమస్కారమండి...." సామాన్లు కిందపెట్టి, వినయంగా నమస్కారం చేశాడు సూర్యారావు. తర్వాత రెండు చేతులూ కట్టుకొని నిలబడ్డాడు.

"నువ్వు రెణ్ణిముషాలు ఆలస్యంగా వచ్చినా నీ పని నేన్చెయ్యాల్సివస్తుంది.... ప్రార్థన టైముకి రావాలని ఎన్ని సార్లు చెప్పాను...వేగరంగా లేచిపోతేచాలు... మన సెక్రట్రీ ప్రేయర్‌కి కూడా వచ్చేస్తారు... ఆ టైముకి స్టాఫంతా వుండక పోతే.... నా అడ్మినిస్ట్రేషన్ గురించి ఏమనుకుంటారో నువ్వాలోచించావా... అస్సలు... ఇక నుంచి

# ఖాళీ మనిషి

-ఉషాకుమారి

నువ్వు ఏడో గంటకి ఇక్కడుండాలి.... అర్థమైందా... వెళ్ళు...."

"డిఫాల్టర్స్‌ని చూసేసరికి రాత్రి ఒంటిగంట అయి..." మిగతా మాటలు మింగేసేడు సూర్యారావు.

"తెలీక అంటున్నాననుకున్నావా.... వద్దు..." ప్రిన్సిపాల్ మళ్ళ ఈ సారి స్తంభం వెనక్కి వెళ్ళిపోయేడు.

సూర్యారావు ఆఫీసు గదిలోకొచ్చాడు. అక్కడ నిలువెత్తు సరస్వతీ విగ్రహం ఉంది. నమస్కారం చేశాడు. తన సీట్లో కూర్చొని, టేబిల్ సొరుగు తీసి రెండు పెద్ద సైజు రిజిష్టర్లను బయటికి తీసాడు.


"ఇవాళ లేటైనట్టుంది..." ఆ మాట విని ప్రిన్సిపాలే మళ్ళీ వచ్చి అడుగు

ఎవర్నో టైమడిగాడు.

"అయ్యో.... ఆలిస్యమయి పోయింది....బస్సొద్దు... నడిచెయ్యడమ్ మంచిది" అనుకొని అడ్డ దారంట జోరుగా నడుస్తున్నాడు. మళ్ళీ దార్లో ఇంకోసారి టైమడిగాడు. గబగబా, నడుచుకుంటూ డాబా గార్డెన్స్ దాటి లలితానగర్ సందులోకి వచ్చాడు.

సూర్యారావు ఎనిమిది గంటలకు స్కూలుకు రావాలి. అనుకోని ఆలస్యం. బెంగగా స్కూలు మెట్లెక్కాడు.

"ఏంవోయ్.... సూర్యం. ఇప్పు డెంతయింది టైము...." స్తంభం చాటు నుంచి హిరణ్యకసిపుడిలా ప్రిన్సిపాల్ ఉద్భవించాడు.



తున్నాడేమోనని భయపడ్డాడు. కానీ కాదు. ఆ గొంతు ఫ్యాన్‌ది. మేనేజు మెంటుకు దగ్గరి వాడవడం వల్ల ఫ్యాన్‌ని కూడా, ప్రిన్సిపాల్ లాగే చూస్తాడు. గౌరవిస్తాడు సూర్యారావు. ఇప్పుడూ అలాగే చేశాడతను.

ఇంతట్లోకి ఎవరో పిల్లలొచ్చారు ఫీజులు కట్టడానికి, ఆ తర్వాత ఎవరో తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల్ని జాయిన్ చెయ్యడానికొచ్చారు. వాళ్ళ వివరాలు కనుక్కొని, అప్లికేషన్ ఫారాలిచ్చి పంపేడు. తర్వాత ఆ వేళ ఎవరెవరు టీచర్లు సెలవు పెట్టారో చూసుకున్నాడు.

ఒక గంట గడిచింది. అప్పుడు జ్ఞాపకానికొచ్చింది తను ఉదయంనుంచి ఏమీ తినలేదని. ఆలస్యమై పోయిందని కాఫీ తాగి బయల్దేరేడు. లేకపోతే రోజూ చల్దన్నం తిని, మధ్యాహ్నం భోజనం కేరేజ్‌లో పెట్టుకొని వచ్చేవాడు.

బంట్రోతును పిల్చి, టిఫిన్ తెప్పించుకుందామని కుర్చీ లోంచి లేచి బయటకొచ్చాడు. వరండా లో నున్న స్తంభం

వైపు చూచి ఆనందించాడు అక్కడ ప్రిన్సిపాల్ లేడని. స్టాఫ్ రూం వేపు వెళ్తున్న సమయంలో ఆ గొంతు వినబడే సరికి చటుక్కున కంగారుగా నిలబడి పోయాడు.

ప్రిన్సిపాలుతన స్థానాన్ని ఈసారి నీళ్ళ టాంకు పక్కకి మార్చాడు.

"పనిలేదా సూర్యారావు.... తిరుగు తున్నావ్..." టాంకు పక్కనుంచి ప్రిన్సిపాల్ అవతరించేడు.

"అయ్య.... బోల్డంత పనుంది.... బంట్రోతు కోస..." మిగతా ముక్కల్ని మింగేసాడు అలవాటుగా సూర్యారావు.

"బంట్రోతు సెక్రట్రీ దగ్గరికి, హెడ్డాఫీసు కెళ్ళాడు... వచ్చాక నీపని చెబ్దూ గాని.... చూడు.... టైమ్ టేబిల్ మారింది... మళ్ళీ పెయిర్ చెయ్యి..." చేతిలోని కాగితాల్ని సూర్యారావు కిచ్చేడు ప్రిన్సిపాల్.

తన సీట్లోకి వచ్చాడుసూర్యారావు టైమ్ టేబుల్ని పరిశుద్ధంగా రాసేసరికి గంట పట్టింది. ఇంతట్లోకి బం.టోతు వచ్చాడు. సూర్యారావు ఉతన్తో ఏదో చెప్దామనుకున్న సమయంలో "ప్రిన్సి పాల్ గారు పిలుస్తున్నారు..." అని చెప్పేసి వెళిపోయాడు బంట్రోతు.

సూర్యారావు టైమ్ టేబుల్ని తీసికెళ్ళి ప్రిన్సిపాల్ టేబిల్ మీద పెట్టి 'పిలిచారా' అన్నట్టుగా మొహం పెట్టి ఒకటోక్లాసు పిల్లాడిలా భయంగా నిలబడ్డాడు.

"చూడు... ఆ సుమతీ టీచర్ రాలేదు.... ఆ ఎనిమిదో క్లాసు ఖాళీగా వుంది... ఈ పిరీడ్ ఎంగేజ్ చెయ్యి...." ఆ క్లాసు వేపు నడిచేడు సూర్యారావు. అది తరగతి గదిలా లేదు. యుద్ధ రంగంలా వుంది. వాళ్ళు పిల్లలా లేరు. శాప వశాన పిల్లలా పుట్టిన ఒకటోరకం రాక్షసుల్లా ఉన్నారు. ఒకర్నొకర్ను తన్ను కుంటూ, కొట్టుకుంటూ పుస్తకాలు విసురుకుంటూ ఇంకులు జల్లుకుంటూ, అరుస్తూ, చిన్న సైజు అసెంబ్లీ లావుంది.

శక్తంతా కూడదీసుకొని నాలుగైదు సార్లు అరిచాక, ఆయన చెప్పింది వినటం మొదలెట్టారు వాళ్ళు. రెండు కథలు చెప్పాడు. ఇంతట్లో గంట కొట్టారు. వెంటనే క్లాసు లోంచి బయటకొచ్చేసాడు అతను.

కడుపుతో ఆకలి. భో జ నా ని కి వెళ్తున్నానని ప్రిన్సిపాల్తో చెపి ్ప స్కూలు బయట కొచ్చాడు.

ఆయన మనసంతా హాయిగా వుంది. డాబా గార్డెన్స్ జంక్షను కొచ్చాడు. ఓ హోటల్లోకి దూరి భోజనం టికెట్టు తీసుకున్నాడు.

అన్నం కలుపుతున్నప్పుడు అతనికి చెల్లెలు జ్ఞాపకానికొచ్చింది. చెల్లెలితో పడ్డ తగాదా గుర్తు కొచ్చింది.

"అమ్మా నాన్నా ఎలాగూ లేరు... పెద్దన్నయ్య వున్నా లేనట్టే.... తను. చెల్లెలు.... చెల్లెలికి ఇష్టమైనట్టేచేస్తే...."


మనసొప్పలేదు ఆయనకు.

నిన్న రాత్రి స్కూలు పని చేసు కుంటున్న సమయంలో

"ఎన్నో కొన్ని ప్రశ్నలువేస్తాను.... సమాధానాలు చెప్తావా.... దాచకుండా సూటిగా చెప్పాలి...." అన్నయ్య కళ్ళ వేపు చూస్తూ అడిగింది చెల్లెలు.

"ఉదయం అడుగుదు కానీలే.... పడుకో...." తప్పించుకో బోయాడు ఆయన. కానీ వదల్లేదు చెల్లెలు.






"అయితే అడుగు" చికాగ్గా అన్నాడు అతను.

"నీ వయసెంత...."

"అదెందుకిప్పుడు...."

"నాకు సమాధానం కావాలి..."

"ముప్ఫై అయిదు దాటింది..."

"పెళ్ళి చేసుకోవా...."

"అతడు జవాబు చెప్పలేదు."

"పోనీ భారతికి నువ్వంటే ఇష్టం... ఏమైనా ఆలోచించావా."

మళ్ళీ మౌనం.

"నీ ప్రశ్నల్తో చంపకు.... నేను పని చేసుకోవాలి...." సూర్యారావు కరుసు కున్నట్టుగా అన్నాడు.

"వెధవ పని.... ఆ ప్రైవేటు స్కూలు బానిస చాకిరి.... వదలమంటే వదలవు...." చెల్లెలు మాటలకు సగం లోనే అడ్డొచ్చి-

"నువ్వు చెప్పదల్చుకున్నది చెప్పు..." అన్నాడు అతను.

"నువ్వు కోప్పడనంటే... నేనో.... అబ్బాయిని ప్రేమించాను.... ఆయన చాలా మంచాయన.... గాజువాక కంపెనీలో పన్చేస్తున్నారు. వాళ్ళ అమ్మా నాన్నా కూడా ఒప్పుకున్నారట. రేపు నిన్నడుగుతానన్నారు...."

సూర్యారావు మాట్లాడలేదు. అతని కంతా ఆశ్చర్యంగా వుంది. తమతాతలు, తండ్రులు ఎంతో నియమ నిష్టలతో పెంచిన వంశం తమది. ఒకప్పుడు కఠోర నియమాలతో, దర్జాలలో అగ్ర హారాల యజమానులుగా సంపాదించిన ప్రతిష్ఠ. ఇప్పటివరకూ తమ ఇళ్ళల్లో అన్నీ శాస్త్రీయమైన వివాహాలే. మచ్చన్నది లేదు.

చెల్లెలు పెళ్ళిరూపంలో తమ వంశం మీద మచ్చపడడం అతనికిష్టం లేదు.

"నేను నీకు సంబంధాలు వెతుకు తున్నాను.... మంచి సంబంధం.... దొరుకుద్ది... మన బంధువులందరికీ చెప్పాను...." సూర్యారావు అన్నాడు.

బంధువులున్నారా మనకి... అమ్మా నాన్నా పోయినప్పుడు ఒక్క బంధువూ రాలేదేం.... చేస్తున్నది పౌరోహిత్యమే కానీ నీకన్నా పెద్ద అంతస్తులో ఉన్నా డనే గదా.... అన్నయ్యకూడా పట్టించు కోవడం లేదు...." చెల్లెలంది. చాలా సేపు ఏంవన లేదు సూర్యారావు. ఆఖరికి

గొంతు విప్పాడు. ఇలా అన్నాడు.

"ఆ కుర్రాడితో చెప్పు. నన్ను కలవద్దని"

చెల్లెలు కళ్ళల్లో నీళ్ళు తిరగడం చూశాడు సూర్యారావు.

హోటల్లో భోంచేసి బయటికొచ్చాడతను.

తనతో వాదించినందుకు చెల్లెలి మీద కోపమొచ్చింది. అంచేతే ఉదయం చెప్పకుండా వచ్చేశాడు. ప్రిన్సిపాల్ని పర్మిషన్ అడిగి త్వరగా ఇంటికి వెళ్ళాలి అనుకున్నాడు అతను.

స్కూల్లో తన కుర్చీలో కూర్చున్న అతనికి ఏ పనీ చేయటానికి తోచలేదు. డబ్బున్న చిన్నతనం నుంచి, డబ్బులేని పెద్దతనం వరకూ సంఘటనలు వరసగా జ్ఞాపకానికొచ్చాయి.

ఆ జ్ఞాపకాల్లో ఒక భాగంగా భారతి జ్ఞాపకానికొచ్చింది. ఆ అమ్మాయి చక్కగా శుభ్రంగా ఉంటుంది. మొట్ట మొదట చెల్లెల్తో పాటు ఇంటికొచ్చింది. తర్వాత చాలాసార్లు వచ్చింది. తనతో మాట్లాడానికి ప్రయత్నించేది. నవ్వడానికి ప్రయత్నించేది. నవ్వించడానికి కవ్వించేది. "నేను బాగులేనా" అని అనేది. 'రుష్యశృంగుడా మీ అన్నయ్య' అని చెల్లెల్తో తనెదురుగా అనేది.

ఒకరోజు ఆదివారం.

తనింటి దగ్గరే ఉన్నాడు. చెల్లెలు కనకమహాలక్ష్మి గుడికి వెళ్ళింది.

"నేను మిమ్మల్ని...." ఆ మాట అంటూ మిగతా వాక్యం పూర్తి చేయకుండా సూర్యారావు వేపు చూసింది భారతి. అతడు చేస్తున్న పనినాపేసి, లేచిపోయి బట్టలు వేసుకొని మౌనంగా సముద్రం ఒడ్డుకెళ్ళిపోయాడు.

తర్వాత భారతి మూడుసార్లు అతడిని కలవడానికి ప్రయత్నం చేసింది.

ఓ రోజు సాయంత్రం. మసక చీకటి పడుతున్న సమయంలో అతడు స్కూలు నుంచి ఇంటికొచ్చాడు.

అప్పుడింట్లో భారతి ఉంది.

వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. ఎదురుగా వచ్చి నిలబడింది భారతి. భారతి బాగుంటుంది అనుకున్నాడు అతను. హేండ్ బేగ్ తీసి "నా పెళ్ళి .... మీరు రావాలి...." శుభలేఖ అందించింది చిన్న నవ్వు నవ్వుతూ.

చిన్న నవ్వు కూడా నవ్వలేకుండానే అతను ఆ శుభలేఖ అందుకున్నాడు. ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి పెళ్ళికి అతను వెళ్ళలేదు.

"సార్"

ఎదురుగా బంట్రోతు. తుళ్ళిపడ్డాడు అతను. కలల వలల్లోంచి బయట పడ్డాడు.

"ప్రిన్సిపాల్ గారు.... పిలుస్తున్నారు...." వెంటనే ప్రిన్సిపాల్ గదికి వెళ్ళాడు.


"చూడు.... సూర్యం.... కలెక్షన్స్ క్లోజ్ చేసి, హెడ్ ఆఫీసులో కట్టేయ్.."

"అలాగే సార్...."

మళ్ళీ గబగబా వెనక్కొచ్చి, కలెక్షన్లు ఒకసారి చూసి, రిజిస్టర్లో రాసుకొని, ప్రిన్సిపాల్ సంతకం చేయించి, హెడ్డాఫీసు కెళ్ళి ఆ సొమ్ముని అక్కడ కట్టేసి స్కూలు కొచ్చాడు.

ప్రిన్సిపాలు పర్మిషన్ తీసుకుని





త్వరగా ఇంటికి వెళ్ళాలనుంది అతనికి. ఆ విషయం చెబ్దామని ఆయన కెదురుగా నిలబడ్డాడు.

"ఇవాళ రిక్షావాడు ఎగ్గొట్టేసేడు... మా పిల్లల్ని కాన్వెంట్ స్కూలు నుంచి తీసుకురావాలి..... నే వెళ్తాను...నువ్వు పే బిల్లు తయారుచేసి టేబిల్ మీద పెట్టి వెళ్ళు...."

చెబ్దామనుకున్న మాటలు సూర్యారావు చెప్పలేకపోయాడు.

తను వెళుతున్నట్టు ఇన్‌ఛార్జితో చెప్పి ప్రిన్సిపాల్ వెళ్ళిపోయాడు.

పేబిల్లు చిత్తుప్రతిని తయారు చెయ్యడానికి రెండుగంటలు పట్టింది. అప్పటికి స్కూల్లో సూర్యారావు ఒక్కడే మిగిలాడు. ఇంతలో నైట్ వాచ్‌మాన్ వచ్చి పలకరించాడు. పనైపోయాక తన గది తలుపులు వేసేసి, రివాజుగా ఆ తాళాల్ని నైట్ వాచ్‌మాన్ చేత ప్రిన్సిపాలు ఇంటికి పంపించి, రోడ్డు మీద కొచ్చాడు సూర్యారావు.

వీధి దీపాల వెల్తురులో రోడ్లు ముచ్చటగా లేవు. నిస్సారంగా, నిస్తేజంగా సూర్యారావులాగే వికారంగా ఉన్నాయి రోడ్లు.

స్కూలు నుంచి జగదంబా జంక్షను కొచ్చాడు అతను.

చిన్న వాల్తేరు బస్సు కోసం అర గంట ఎదురు చూసాడు. రాలేదు.

'నడిచేస్తేనే మంచిద'నుకొని నడక ప్రారంభించాడు.

రామ్‌నగర్ దాటుతున్నపుడు చెల్లెలు జ్ఞాపకానికొచ్చింది.

"పిచ్చిపిల్ల.... మధ్యాన్నం అన్నం తిందో లేదో... బుజ్జగించాల్సింది పోయి, అనవసరంగా కోప్పడ్డాడు.... ఎలాగోలా చెల్లికి మంచి సంబంధం చూడాలి.... దానికి పెళ్ళి చేసి పంపిస్తే తనకున్న బాధ్యత తీరిపోయినట్టే..."

సిరిపురం జంక్షను కొచ్చాడు.

భారతి, వాళ్ళాయన సముద్రం వేపు వెళుతున్నారు. భారతి, సూర్యారావుని చూసింది. భర్తతో ఏదో చెప్తోంది. సూర్యారావు ఆ దృశ్యాన్ని ఓరగా చూశాడు. గబగబా అడుగులు వేశాడు. చాలా దూరం వచ్చి, వెనక్కి తిరిగి



**లాయరు సలహా**

ఓ అమాయకరావ్ కొత్తగా క్లబ్‌లో చేరాడు. మొదటిరోజు క్లాస్‌లో కూర్చుని తన పక్కనే ఉన్న లాయర్‌తో పరిచయం చేసుకున్నాడు.

"మబ్బులు ముసుకొస్తున్నయ్! ఇంకా సేపట్లో వర్షం కురుస్తుందంటారా?" అనడిగాడు లాయర్ని.

"కురుస్తుందనినేననను!" అన్నాడు లాయర్. ఆ మర్నాడు అమాయకరావ్‌కి లాయర్ నుంచి లాయర్ సలహా ఇచ్చినందుగ్గాను బిల్ వచ్చింది.

మరో పదిరోజుల తర్వాత మళ్ళీ లాయర్ పక్కనే కూర్చోవటం తటస్థించింది.

"మనకీ పాకిస్తాన్‌కీ మళ్ళీ యుద్ధం వస్తుందంటారా?" అడిగాడు అమాయకరావ్.

"సందేహాస్పదమే!" అన్నాడు లాయరు. రెండోరోజు దానికూడా బిల్ పంపించాడతను.

ఆ బిల్ పట్టుకుని కోపంగా లాయర్ దగ్గర కెళ్ళాడతను.

"ఏయ్ శుంఠా! నువ్వు పరమ వెధవ్వి! దొంగరాస్కెల్‌వి!" అని అరచి వెనక్కి వెళ్ళిపోబోతూ మళ్ళీ ఆగి "ఇదిగో! ఇప్పుడు ఇదంతా నేనె చెప్తున్నాను. నిన్నేమి అడగటం లేదు! గుర్తుంచుకో." అనేసి వెళ్ళిపోయాడతను.

చూశాడు. భారతి వాళ్ళాయన కనిపించడం లేదు. ఇపుడెంతో హాయిగా ఉంది సూర్యారావుకి.


మరో పావుగంటలో ఇంటికొచ్చాడు సూర్యారావు. చెల్లెలు లేదు. పక్కింట్లో తాళాలు తీసుకొని గదిలో కూర్చున్నాడు. గంట, రెండు గంటలు గడిచాయి. అప్పుడు ఎదురుగా ఉన్న టేబిల్ వేపు చటుక్కున చూశాడు సూర్యారావు ఆ టేబిల్ మీదున్న ఉత్తరాన్ని గబుక్కున అందుకున్నాడు.

"అన్నయ్యా! నువ్వొప్పుకోనని తెల్సే నీ అభిప్రాయం అడిగాను... కానీ అంతకు రెండ్రోజుల ముందే రిజిష్ట్రార్ ఆఫీసులో మేమిద్దరం పెళ్ళి చేసుకున్నాం.... నేను బాగానే వుంటాను. అన్నయ్యా! బతుక్కి తెగింపు అవసరం ....అందుకే నేను వెళ్ళిపోతున్నాను.... నువ్వెప్పుడైనా మా ఇంటికి రావొచ్చు ....కాగా మొన్న భారతి మనింటికొచ్చింది.... నీకో విషయం చెప్పమంది ఇష్టాల్ని చంపుకునే వాళ్ళు తన కసహ్యమట.... వుంటాను..."

రెండుసార్లు చదివేడు ఉత్తరాన్ని 'చెల్లెలే తనసర్థం చేసుకోలేదు' అనుకున్నాడు. భారతి వ్యాఖ్యకు కోపమొచ్చింది. ఎవరేమనుకున్నా నేను నాలాగే వుంటాననుకున్నాడు.

ఉదయం మళ్ళీ మామూలే. తన సహజ వేషంతో స్కూలుకు బయల్దేరాడు సూర్యారావు. నిన్నటికీ ఇవాల్టికీ తేడా అతని చేతి సంచిలో ఇవాళ భగవద్గీత వుంది.





# ఆరుద్ర గళ్ళనుడికట్టు 12

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 అ | న | 2 గ | న | 3 గా | ■ | 4 దు | షి | 5 త |
| ర | ■ | డిం | ■ | 6 య | క | రం | ■ | గ |
| 7 వం | 8 ట | చె | రు | కు | ■ | 9 త | ర్జ | ని |
| ■ | క్క | ■ | ■ | లు | ■ | ము | ■ | వా |
| 10 ప | రి | 11 పా | టి | ■ | 12 ప | లు | 13 వా | డు |
| ల | ■ | రి | ■ | 14 అ | ■ | ■ | ల | ■ |
| 15 క్ష | తే | జీ | ■ | 16 నా | ట్య | 17 రం | గ | 18 ము |
| రిం | ■ | 19 త్ర | ఢి | మి | ■ | జ | ■ | లి |
| 20 పృ | థ్వి | ము | ■ | 21 క | ధ | కం | చి | కీ |

గమనిక :

*గళ్ళనుడికట్టు -12 ఆల్ కరెక్ట్‌గా ఎవ్వరూ పూరించలేకపోయారు.*

*ఈ సంచికలో ఆరుద్ర గళ్ళనుడికట్టు -13 కొన్ని కారణాల వల్ల ప్రచురించలేక పోయాం. వచ్చే సంచికనుండీ మళ్ళీ మీ మెదడుకి మేత పెట్టడానికి ప్రయత్నిస్తాం!*

*- ఎడిటర్.*



